నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | బుధవారం 8 నవంబర్ 2023 www.ntnews.com

దటీజ్ తెలంగాణ

డేటా మ్యాప్స్ వేదిక ఇండియా ఇన్ పిక్సెల్స్ మ్యాప్స్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం తెలంగాణలో 40 శాతం సూక్ష్మ, మధ్యశ్రేణి పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) మహిళలే సారథులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఛత్తీస్‌గఢ్ 9 శాతం, హిమాచల్ ప్రదేశ్ 13, కర్ణాటక 26, బీజేపీ పాలిత గుజరాత్ 26, యూపీ 10, మధ్యప్రదేశ్ 14శాతంతో అట్టడుగు స్థానాల్లో ఉన్నాయి.

సంక్షేమం

గర్భిణులు సురక్షితంగా ఇంటి నుంచి దవాఖానలకు వెళ్లి, పరీక్షలు చేయించుకొని భద్రంగా ఇంటికి తిరిగి రావాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అమ్మ ఒడి వాహనాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 550 వరకు అమ్మ ఒడి వాహనాలు ఉన్నాయి.

అమ్మ ఒడి

ప్రారంభం 2018
వాహనాలు 550

సోషల్ యాంగిల్

ఇగోరా బై.. మళ్ల మళ్ల అడగకుర్రి
కేసీఆర్ నీకు ఏం ఇచ్చిండని..
నాది తెలంగాణ రాష్ట్రం అని
గర్వంగా చెప్పుకునే అర్హత ఇచ్చిండు..

అంతో..ఇంతో గులుకుంట మాట్లాడినోళ్లు
సుత ఆభర్ల ఇంకెవలికి ఏత్తం..
పెద్దమనిషికి కాకపోతే
అని చిలిపినవ్వు నవ్వుతుండ్రు..

- ఎస్‌డీ మున్నా

ప్రచారంలో కారు స్పీడు
బీఆర్ఎస్ గ్రాఫ్ జోరు
కాంగ్రెస్‌లో కుమ్ములాటల తీరు
బీజేపీ అబద్ధాల హోరు..

కాంగ్రెస్ బీటర్
బీజేపీ ఫేకర్
బీఆర్ఎస్ ఫైటర్

- సుధీర్ కుమార్ తాండ్ర

కేసీఆర్ సీఎంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది మొదలు రెండు టర్మ్‌లల్లో హైదరాబాద్ భూతల స్వర్గమయ్యింది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ఐకాన్ వల్ల గ్లోబల్ సిటీగా వినుతికెక్కింది. ఆయన అనితర సాధ్యమైన సామర్థ్యంతో ఐటీ రంగంలో పెట్టుబడులు పెరిగాయి. ప్రత్యక్ష కొలువులు, పరోక్ష ఉపాధిలో రాష్ట్ర యువతకు హైదరాబాద్ గమ్యస్థానమైంది.

యువ ఓటర్ హ్యాట్రిక్ మేకర్

ఈవీఎం మీట నొక్కే టైం సమీపిస్తున్నది. మరి 3.17 కోట్ల ఓటర్ల మదిలో ఉన్నదేంటి? అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయబోయే 17.01 లక్షల కొత్త ఓటర్ల కడుపులో ఏమున్నది? ఏకంగా 1.20 కోట్ల అత్యధిక జనాభా గల హైదరాబాటీలు ఏం ఆలోచిస్తున్నారు? ఎటువైపు మొగ్గుతున్నారు? మెజారిటీ పౌరులు అందునా యువత స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వాన్నే కోరుకుంటున్నట్టు విదితమవుతున్నది.

స్థిరమైన ప్రభుత్వం.. సమర్థవంతమైన నాయకత్వానికే యువత మద్దతు

చదువులు, కొలువులు, ఉపాధికి కేరాఫ్ హైదరాబాద్

తొమ్మిదిన్నరేండ్లలో నాలుగింతలు పెరిగిన ఐటీ ఎగుమతులు

చదువులు, కొలువులకు హైదరాబాద్‌లో కొదవే లేదు..

2014కు ముందు రూ.57,258 కోట్లు ఉన్న ఐటీ ఎగుమతులు 2023కల్లా రూ.2,41,275 కోట్లకు ఎగబాకాయి. మొత్తంగా తెలంగాణ శ్రేయస్సుకు ఊతమైంది. కాబట్టే కొత్త తరాలకు విద్య, ఉద్యోగాల కోసం కనుల ఎదుట నిలిచిన కల్పతరువయ్యారు మంత్రి కేటీఆర్. యువత చదువులు, కొలువులకు కొదవే లేదని నిరూపించారు. ఈ పురోగమన లీడర్‌షిప్‌నకు మద్దతుగా నిలువాలని తాము గట్టిగా డిసైడ్ అయినట్టు ఐఐటీ హైదరాబాద్ డ్యూయల్ డిగ్రీ హోల్డర్, హైదరాబాదీ తుమ్మ వినీత్ రెడ్డి చెప్పాడు. అల్వాల్‌లో నివసించే 23 ఏండ్ల వినీత్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్నాడు. మెకానికల్ ఇంజినీరింగ్ & ఆంత్రప్రెన్యూర్‌షిప్‌లో డ్యూయల్ డిగ్రీ హైదరాబాద్‌లోనే తాను పూర్తి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కల్పించిన అనువైన స్థితిగతులే కారణమంటాడు. కేసీఆర్ సర్కార్, ఐటీ శాఖను అంచనాకు అందని విధంగా మంత్రి కేటీఆర్ లీడ్ చేయడం వల్ల అనేక విదేశీ, ఎంఎన్‌సీ కంపెనీలు హైదరాబాద్‌ను హెడ్‌క్వార్టర్స్‌గా ఎంచుకోవడంతో తనలాంటి ఎందరికో ఇక్కడే ఉద్యోగ భాగ్యం సులువైందని ఈ నూనుగు మీసాల ఐఐటీయన్/టెకీ హానెస్ట్‌గా విశ్లేషించాడు.

దృఢమైన పునాదులు వేసిన కేసీఆర్ సర్కార్

రాయదుర్గంలోని ప్రఖ్యాత యూఎస్ఏ కంపెనీలో డేటా సైంటిస్టుగా రూ.30 లక్షల వార్షిక ప్రారంభ ప్యాకేజీతో గడిచిన అక్టోబర్ 16న విధుల్లో చేరాడు వినీత్ రెడ్డి. తనలాంటి యువతరం బంగారు భవితకు బీఆర్ఎస్ ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహాలతో దృఢమైన పునాదులు వేసిందని కితాబిచ్చాడు. తమ సర్కిల్స్‌లో కేటీఆర్ నాయకత్వ నైపుణ్యం గురించి చర్చ చేస్తూ, అనేక సందర్భాల్లో కృతజ్ఞతగా కొనియాడుతుంటామని సంతోషంగా చెప్పాడు. తెలంగాణ రాష్ట్రం ఒక స్టార్టప్ వెంచర్‌గా వెలిసిందంటే అది కేటీఆర్ విజనరి విక్టరీనే అని తేల్చిచెప్పాడు. హైదరాబాద్‌లో 67 కిలోమీటర్ల వరకు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్ల మేర విస్తరింపజేయడం, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు అదనంగా మరొకటి సంకల్పించడం గొప్ప విషయంగా అభివర్ణించాడు. అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలతో 10 వేల పడకల దవాఖానలు నెలకొల్పడం వంటివి వచ్చే వందేండ్లకు సరిపడా ప్రణాళికలు సజావుగా సాగాలంటే కేసీఆర్ సర్కార్ హ్యాట్రిక్ కొట్టాలని ప్రగాఢంగా ఆకాంక్షించాడు. మన రాష్ట్రంలో ఈ ఒరవడి ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగకూడదని, కంటిన్యుటీకి సపోర్టుగా తమ యంగ్ జనరేషన్ నిశ్చయమైందని తెలిపాడు. ఒకవేళ బీఆర్ఎస్ సర్కారు ఈ ఎన్నికల్లో గెలవకపోతే హైదరాబాద్ సహా తెలంగాణ తిరోగమనం తప్పదని ఎంతో ఉన్నతంగా, యథార్థంగా విశ్లేషించాడు యువ టెకీ వినీత్ రెడ్డి. మెజారిటీ ప్రజల ఆమోదం తప్పక లభిస్తుందనే చెరగని నమ్మకం, విశ్వాసానికి చిహ్నంగా తన అంతరంగాన్ని ఆవిష్కరించాడు. తన లాంటి ఎందరో ఇక్కడ ఉద్యోగం చేయడాన్ని పునరాలోచన చేసే దుస్థితి, విదేశాలకు వెళ్లే పరిస్థితి రావొద్దని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాడు.

... ఇల్లెందుల దుర్గాప్రసాద్

చలో దేఖ్‌లేంగే!

సోషల్‌మీడియాలో బీఆర్ఎస్ సాంగ్స్ ట్రెండింగ్



హలో... జై తెలంగాణ అన్న..
జై తెలంగాణ అన్న... బాగున్నావే?
ఏంది గంత మెల్లగ అడుగుతవ్... ఉత్తుత్త బాగుండుడు కాదు, మస్త్ ఊపుల ఉన్ననే
నువ్వు గింతపొద్దుగాల లేవంగనే నాకు ఫోన్ కొట్టినవంటనే నాకర్థమైందన్న!
'గులాబీల జెండలే రామక్క' పాట ఎట్ల ఊపుడు ఊపుతున్నది చూస్తున్నవా అన్న?
గిగ్గిరగిర గిగ్గిరగిర ఔర్ ఏక్ ధక్కా – కేసీఆర్ పక్కా...
గీ పాట కూడ దుమ్ములేపుతుందన్న
రామక్క పాటకైతే ప్రపంచమంత రీల్స్ చేసి పెడుతున్నరు
గిగ్గిరగిర ఔరే ఏక్ ధక్కా పాటకైతే మన రామన్న లేచి ఏం స్టెప్పులు ఏశిండన్న?!
రామన్న క్లాసే కాదు... అవసరమైతే పక్కా మాస్ గూడ అయితడు
ఉత్తుత్త మాస్ కాదు... ఊర మాస్!
ఇగ మన పెద్ద సారైతే హెలికాప్టరెక్కి గిర్ర గిర్ర తిరుగుతున్నడు...రోజూ సభలే!
సూత్తె గంత బక్కగున్నడు గాని, గా ఎనర్జీ సూడు... నీకు లేదు, నాకు లేదు!
గా సభలల్ల సూడు... ఏం జనం ఏం జనం!
సీన్మా యాక్టర్లను సూడటానిగ్గూడ రారు గంత గనం జనం...
మన పెద్ద సార్ కోసం వస్తరు!
కిందా మీదా, ఆ పక్కా ఈ పక్కా... ఎటు దిక్కు ఎంత దూరం చూసినా
గులాబీ రంగే గులాబీ రంగు!
అవునన్న... ఎటు సూడు గులాబీ గులాబీ గులాబీ
నాకు తెల్వక అడుగుత... గివ్వన్నీ చూసినంక గూడ ఏమన్న డౌటుంటాదే?
అడుగు బొడుగు ఇంకేమన్న ఉంటె... చలో దేఖ్‌లేంగే!
అన్నా... మరి గా గజ్వేల్ల రాజేందర్,
కామారెడ్డిల గా రేవంత్ రెడ్డి... గాల్ల సంగతేంది? ఏమైతదంటవ్?
ఏమైతది... పోశమ్మ గుడి ముంగట కట్టేశిన పొట్టేళ్ల గతే గాల్ల గతి గూడ!

బస్... ఔర్ ఏక్ ధక్కా.. కేసీఆర్ హ్యాట్రిక్ పక్కా!

... మనోహర్ చిమ్మని

సబ్ సే చోటా.. చార్‌మినార్

రాష్ట్రాన్ని భౌగోళికంగా పరిశీలిస్తే అతి చిన్న నియోజకవర్గం చార్మినార్. ఈ నియోజకవర్గం 5.31 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్నది. అతి పెద్ద నియోజకవర్గంగా ములుగు 3,979 చదరపు కిలోమీటర్లు ఉన్నట్లు అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. అత్యల్పంగా భద్రాచలంలో 1.46 లక్షలు, అత్యధికంగా శేరిలింగంపల్లిలో 6.94 లక్షల మంది ఓటర్లున్నారు. రవాణా, భౌగోళిక పరిస్థితులను బట్టి పాలనను అందరికీ చేరువ చేయాలని తెలంగాణ ప్రభుత్వం జిల్లాలను పునర్విభజన చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత అనేక శాసనసభ నియోజకవర్గాలు రెండు, మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. 36 శాసన సభ నియోజకవర్గాలు రెండు జిల్లాల పరిధిలో ఉండగా, 8 శాసనసభ నియోజకవర్గాలు మూడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. 75 శాసనసభ నియోజకవర్గాలు ఒకే జిల్లా పరిధిలో ఉన్నాయి.

5.31 చదరపు కిలోమీటర్ల పరిధి

బాలానగర్ బాధలు తప్పినయ్

మూడు దశాబ్దాలుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి కావాలని కోరుతున్న బాలానగర్ పరిసర ప్రాంతాల ప్రజల కల తెలంగాణలో సాకారమయ్యింది. ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆరు వరుసలతో బాలానగర్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టి 2021, జూన్‌లో నగరవాసులకు అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 387 కోట్ల బడ్జెట్ కేటాయించింది. రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి పరిహారంగా రూ. 265 కోట్లు చెల్లించింది. 1.13 కి.మీ పొడవున్న ఫ్లై ఓవర్ నిర్మాణానికి రూ.122 కోట్లు ఖర్చు చేసింది.

తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమకారులకు పుట్టినిల్లు, గ్రంథాలయ ఉద్యమానికి ఊపిరి పోయడంతో పాటు అనేక ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన సూర్యాపేట నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రంలో అధోగతిపాలైంది. స్వరాష్ట్రంలో 2014 తరువాత జరిగిన అభివృద్ధి నభూతో నభవిష్యత్ అన్న రీతిలో మంత్రి జగదీశ్‌రెడ్డికి ముందు, తరువాత అని చెప్పుకునేలా పట్టణం మారిందని స్థానికులు గర్వంగా చెబుతున్నారు. – సూర్యాపేట, (నమస్తే తెలంగాణ)

సీరియల్ స్టోరీ : సూర్యాపేట

సూర్యాపేటలో మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్

గడపగడపకూ స్వచ్ఛ నీరు..

రూ.285 కోట్లతో మిషన్ భగీరథ

రూ.7,500 కోట్లతో డెవలప్‌మెంట్

మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రజల మద్దతు

1952లో ఏర్పాటైన సూర్యాపేట నియోజకవర్గం అన్ని పార్టీలకు ఆతిథ్యం ఇచ్చింది. 1952 నుంచి 1957 వరకు పీడీఎఫ్ గెలువగా, ఆ తర్వాత ఐదుసార్లు కాంగ్రెస్, నాలుగుసార్లు టీడీపీ విజయం సాధించాయి. తెలంగాణ ఆవిర్భావం అనంతరం వరుసగా రెండుసార్లు బీఆర్ఎస్ నుంచి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విజయం సాధించారు. తొమ్మిదిన్నరేండ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కోసం రూ.7,500 కోట్లు ఖర్చు చేశారు. 2014 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావుపై, 2018లో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డిపై జగదీశ్‌రెడ్డి విజయం సాధించారు.

మారిన సూర్యాపేట రూపురేఖలు..

అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న నియోజకవర్గాన్ని విద్యుత్ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో ఇతర నియోజకవర్గాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారు. రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రాష్ట్రంలోనే ఏ పట్టణంలో లేని విధంగా రూ.42 కోట్లతో రెండు మినీ ట్యాంక్ బండ్‌లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే సద్దుల చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, ప్రస్తుతం పుల్లారెడ్డి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తున్నారు. మురుగు నీటి శుద్ధికి రూ.120 కోట్లు, పట్టణ అంతర్గత రోడ్లకు రూ.150 కోట్లు, మురుగు కాల్వలకు రూ.85 కోట్లు, రాష్ట్రంలోనే మోడల్‌గా నిలిచిన సమీకృత మాడల్ మార్కెట్‌కు రూ.31 కోట్లు, శ్మశానవాటికల అభివృద్ధికి రూ.15 కోట్లు, పట్టణ ప్రకృతి వనాలకు రూ.5 కోట్లు, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల్లో సుమారు రూ.80 కోట్లను వివిధ అభివృద్ధి పనులకు కేటాయించారు. జిల్లా కేంద్రంలో రూ.95 కోట్లతో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు నిర్మించారు. ఆటోనగర్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట్లు జరుగుతున్నవి. గతంలో పట్టణంలో రెండు పార్కులు ఉండగా, ఇపుడు వాటి సంఖ్య 65కు చేరింది. వీధుల్లో ఓపెన్ జిమ్‌లు, జిగేల్‌మనిపించేలా విద్యుత్ వెలుగులు, చౌరస్తాల విస్తరణ, వాటర్ ఫౌంటెయిన్లు, వీధుల్లో గ్రీనరీని పంచుతున్న రకరకాల మొక్కలు, పట్టణం నడిబొడ్డు నుంచి శివారు ప్రాంతాల వరకు రహదారులు, మురుగు కాల్వలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇలా ఎన్నో నిర్మించారు.

నాలుగు రెట్లు పెరిగిన వరి సాగు..

2014కు ముందు నియోజకవర్గంలో సాగు నీరు లేక 20 శాతం కూడా వరి సాగు కాలేదు. నేడు నియోజకవర్గానికి కృష్ణా, గోదావరి, మూసీ నీరు వస్తుండటంతో రికార్డు స్థాయిలో వరి పంట పండుతున్నది. నియోజకవర్గంలో 59,695 ఎకరాల భూమి ఉంటే.. గతంలో 15 వేల ఎకరాలకు మించి వరి సాగైన దాఖలాలు లేవు. నేడు వంద శాతం సాగులోకి వచ్చింది.

నాడు మురుగు నీళ్లు.. నేడు స్వచ్ఛమైన నీళ్లు

సూర్యాపేట పట్టణానికి హైదరాబాద్ మురుగు నీటిని తాపించిన ఘనత నాటి పాలకులది. సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథతో నియోజకవర్గంలో దాదాపు రూ.285 కోట్లు ఖర్చు చేసి నేడు ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నది. జిల్లా కేంద్రంతోపాటు 113 గ్రామ పంచాయతీలు, వాటి ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్

హైదరాబాద్ పచ్చని పందిరి

సహర్ కీ బాత్

హరితహారంతో పచ్చదనానికి జీవం పోసిన కేసీఆర్

హైదరాబాద్ నగర అభివృద్ధిలో హరితహారం కీలకంగా మారింది. ఎండిపోయిన పార్కులకు హరితహారం వనాలతో జీవం పోసిన గాడ్ ఫాదర్ కేసీఆరే. నగరానికి బంగారు మణిహారమయ్యింది. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రతి పార్కూ.. ప్రజల హృదయాలను పరవశింపజేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం తీర్చిదిద్దింది. సెంట్రల్ హైదరాబాద్ నుంచి మొదలు కొని శివారు ప్రాంతాల వరకు పచ్చదనం విస్తరించింది. ఎటుచూసినా పచ్చటి వనాలతో చారిత్రక పట్టణం అలరిస్తున్నది. మహానగరం చుట్టూ దట్టమైన హరిత వనాలు స్వచ్ఛమైన గాలిని అందిస్తుండటంతో నగర ప్రజలకు ఆరోగ్య సమస్యలు తగ్గినయ్.

పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇది మంచిగ పనిచేస్తున్నది. భవిష్యత్తు తరాలకు పచ్చటి బాటను నిర్మించినట్లు అనిపిస్తున్నది. ఇంతటి ఘనకార్యాన్ని సాధించిన చంద్రశేఖరుడికి నగర ప్రజలు రుణపడి ఉంటారు. హరిత హారం పచ్చ టి స్ఫూర్తితో పదికాలాల పాటు పెద్ద సారు (కేసీఆర్) అంతే పచ్చగా ఉండాలని కోరుకుంటున్న. ఇప్పటికీ, ఎప్పటికీ చారిత్రక నగరం కేసీఆర్ లాంటి గొప్ప నాయకున్ని మదిల పెట్టుకుంటది. ఇంతజేసిన సారు మళ్లొక్క సారి ముఖ్యమంత్రి గావాలని కోరుకుంటున్న. మళ్లా బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతదని నా మదిల తలుస్తున్నది.

- కమల రవికుమార్ కంటోన్మెంట్ వార్డు-8